తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 02 - సెప్టెంబర్ - 2025




# సిద్ధి వినాయక స్వామి ఆలయంలో తాతాజీ ప్రత్యేక పూజలు



**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త ) :**
కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో వినాయక చవితి నవరాత్రులలో భాగంగా శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

17వ గణపతి నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలోని యువకులు గణపతి మాల ధారణతో అత్యంత భక్తి శ్రద్ధలతో ఉదయం సాయంత్రం విఘ్నాలకు అధిపతి అయిన గణపతి పూజలు శాస్త్రోక్తంగా పూజలు జరుగుతున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చోడిశెట్టి చక్రధర్, సిద్ధి వినాయక ఫ్రెండ్ సర్కిల్, తాతాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం పై కమిటీలతో అధికారుల సమావేశం

## - గోదావరి వరద ఉధృతి కారణంగా పంట కాలువల్లో నిమజ్జనం చెయ్యాలి



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త ) :**
వినాయక చవితి ఉత్సవాలు ముగింపు దశకు చేరడంతో గణేష్ నిమజ్జ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం లేకుండా నిర్వహించేందుకు గణేష్ మండప ఉత్సవ కమిటీలు సహకరించాలని తాసిల్దార్ టి ఆర్ రాజేశ్వరరావు అన్నారు. గౌతమి,వశిష్ట గోదావరి నదుల్లో నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున ఎటువంటి ప్రాణ నష్టానికి అవకాశం లేకుండా పంట కాలువల్లో నిమజ్జనం నిర్వహించాలని కోరారు. సోమవారం ఆత్రేయపురం మండల పరిషత్ సమావేశపు హాలులో మండల పరిధిలోని 17 గ్రామాలకు చెందిన గ్రామ కార్యదర్శులు, గ్రామ వీఆర్వోలు, మహిళా పోలీసులు, ఉత్సవ కమిటీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో బి కే ఎస్ ఎస్ వెంకట రామన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తాసిల్దార్ టి ఆర్ రాజేశ్వరరావు, ఎస్సై. ఎస్ రాము పాల్గొని గణేష్ నిమజ్జోత్సవాలను మండలంలో శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామస్థాయి అధికారులతో కలిసి యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనోత్సవం కార్యక్రమాన్ని ఏ ప్రాంతంలో నిర్వహించేది ఉత్సవ కమిటీ నిర్వాహకులు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. పోలీస్ , రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారుల నేతృత్వంలో పహారా ఏర్పాటు చేసి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గణేష్ మండప కమిటీ నిర్వాహకులు, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకం మహిళా సాధికారతకు ప్రతీకకు ఎమ్మెల్యే బండారు

## - రావులపాలెంలో ఘనంగా స్త్రీ శక్తి విజయోత్సవ సభ



**రావులపాలెం , సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త ) :**
స్త్రీ శక్తి పథకం మహిళా సాధికారతకు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం ఎం.కె.ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం స్త్రీ శక్తి విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు తొలిసారిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముల్లోకాలలో తొలి పూజలు అందుకునే ఆది దేవుడు గణపతిని సృష్టించింది పార్వతీ మాతేనని మహిళలంటేనే శక్తికి ప్రతీకలని కొనియాడారు. ఒక కుటుంబం ఉన్నత స్థితికి చేరింది అంటే ఆ కుటుంబాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషించేది మహిళలేనన్నారు. స్త్రీ శక్తి - ఉచిత బస్సు ప్రయాణం అనేది మహిళలకు ఆర్థిక, సామాజిక పురోగతి కల్పించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఇచ్చిన వరం అన్నారు.స్త్రీ శక్తి విజయోత్సవ సభకు వెల్లువెత్తిన మహిళా లోకమే కూటమి ప్రభుత్వంపై మహిళలకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ కోఆపరేటివ్ కార్పోరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి, కొత్తపల్లి వెంకటలక్ష్మి, దుర్గారావు, దండంగి మమతా, యల్లమిల్లి చంద్రకుమారి, నియోజకవర్గ తెలుగు మహిళా సభ్యులు, జనసేన వీరామహిళలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొహర్రం సంతాప కార్యక్రమాలకు వీడ్కోలు



**మామిడికుదురు , సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త ) :**
ఇరాక్ లోని కర్బలా పుణ్య భూమిలో వీరమరణం పొందిన ఇమామ్ హుస్సేన్ తో పాటు అతని పరివారానికి నగరం, మామిడికుదురు గ్రామాలకు చెందిన ముస్లింలు సోమవారం ఘనంగా నివాళర్పించారు.రెండు నెలల ఎనిమిది రోజులు నిర్వహించిన మొహర్రం సంతాప కార్యక్రమాల ముగింపులో భాగంగా మామిడికుదురు ఇమామ్ అలీరజా పంజాలో మాతం జరిగింది.అనంతరం నగరం,మామిడికుదురు గ్రామాల్లో ఉన్న సుమారు 45 పంజాల్లో మాతం నిర్వహించారు. ఇమామ్ అలీరజా పంజా ముతవల్లి సయ్యద్ రజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లింలు మహిళలు పాల్గొని నివాళులుఅర్పించారు.మౌలానా సయ్యద్ అబ్బాస్ బాఖరీ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ బజ్మె ముంతజరీనే ఇమామ్ మహిది భక్త బృందం వారు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

# ఖనిజ సంపాదనను దోచి పెడుతున్న కూటమి సర్కార్ : జమ్మలమడక నాగమణి



**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త ) :**
రాష్ట్రంలో కోస్టల్ కారిడార్ లో సముద్ర తీరంలో ఉన్న బీచ్ శాండ్ ను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టడం దారుణమని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం కమిటీ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి ఆవేదన చెందారు. సోమవారం సాయంత్రం తమ స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ బీచ్ శాండ్ లీజు తవ్వకాలకు ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ కు గతంలో కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, కేవలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బీచ్ శాండ్ తవ్వకాలు జరపాల్సి ఉండగా అదానీ వంటి ప్రైవేటు సంస్థలకు అనుమతులు ఇవ్వడం కూటమి సర్కార్ రాష్ట్ర ఖనిజ సంపదను దోచిపెడుతుందని జమ్మలమడక ఆరోపించారు. ఇండియన్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ లిమిటెడ్ వద్ద రిజిస్టర్ అయిన సంస్థలకు మాత్రమే విక్రయించాలని అన్నారు.బీచ్ శాండ్ లో లభించే మోనజైట్, ఇల్లిమనైట్, రుటైల్ , లుకో ఎక్ప్రెన్, జిర్కాన్, గార్నెట్, సిల్లిమనేట్ , వంటి బీచ్ శాండ్ లో లభించే 8 రకముల ఖనిజ సంపద ను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని, కేవలం 8 శాతం కమిషన్ కోసం వేల కోట్ల రూపాయలు విలువ చేసే ఖనిజ సంపద కేంద్ర ప్రభుత్వం సహకారం తో దోచి పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు.

# ఘనంగా గణపతి హెూమం



**మామిడికుదురు , సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త ) :**
గణపతి నవరాత్రుల్లో భాగంగా మామిడికుదురు నూకాలమ్మ ఆలయ ప్రాంగణంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద సోమవారం లక్ష్మీ గణపతి హెూమం బైభవంగా నిర్వహించారు.ఈలి రామకృష్ణ ప్రసాద్ సుహాసిని,ఇంటి మహేంద్ర శిరీష దంపతులు హెూమంలో కర్తలుగా పాల్గొని పూజలు చేశారు. వినాయకునికి కర్పూరంతో అర్చన చేశారు.పూజల అనంతరం ఆలయం వద్ద భారీ స్థాయిలో అన్న సమారాధన జరిగింది. భక్తులు ఈ అన్న సమారాధనలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించారు.

# విధుల్లో చేరిన ఎంపీడీవో జి శివరామకృష్ణయ్య



**రౌతులపూడి ,సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త )**
రౌతులపూడి ఎంపీడీవో జి. శివ రామకృష్ణయ్య సోమవారం విధుల్లో చేరారు. అనంతరం గ్రీవెన్స్ స్వీకరించారు.గత నెలరోజులు పరిపాలన విధానాలపై సామర్లకోట శిక్షణ కేంద్రం లో శిక్షణ పొందారు. ప్రభుత్వంలోని అన్ని విభాగాలను ఎంపీడీవోలు సమన్వయం చేసుకోవాలని శిక్షణలో తెలియజేశారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రధాన భూమిక ఎంపీడీవోలదేనన్నారు.

# సిఆర్బి స్టోన్ క్రషర్స్ నుండి మా పంటలను కాపాడండి



**రౌతులపూడి,సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త )**
మండలంలోని తిరుపతమ్మ పేట( మల్లంపేట )లో నిర్మించిన సిఆర్బి. స్టోన్ క్రషర్స్ నుండి మా పంటలను కాపాడాలంటూ ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. స్టోన్ క్రషర్ నుండి వెలువడుతున్న బూడిద, దుమ్ము, ధూళికణాలుపొగ మంచు వలే వెద జల్లుతూ మా పంటలను కప్పేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నా మన్నారు. వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పాడిపశువులకు మేత వేయడానికి వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నా మన్నారు.ఈ క్రషర్ నుండి వెలువడే వాయుకాలు ష్యంతో రోగాల బారిన పడే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలు పట్టించుకోకుండా క్రషర్నిర్వహిస్తున్న యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని అధికారులను వారు కోరారు.

# ఏపీఎన్ఆర్టిఎస్ సంస్థ సహకారం అభినందనీయం : సర్పంచ్ బాలరాజు



**అంబాజీపేట , సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త ) :**
పరాయి దేశంలో మృతి చెందిన మహిళ మృతదేహాన్ని స్వదేశం పంపించేందుకు అక్కడ పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెన్ట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్టిఎస్) అందించిన సహకారం అభినందనీయమని సర్పంచి జల్లి బాలరాజు అన్నారు. మండలంలోని పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన కాగిత అర్జమ్మ ఉపాధి కోసం బెహరాన్ దేశం వెళ్లి గత నెల 14న అనారోగ్యంతో అక్కడ మృతి చెందింది. మృతురాలు అర్జమ్మ గత పదేళ్లుగా అక్కడే పని చేస్తుందని బంధువులు తెలిపారు.ఆమె మృత దేహాన్ని స్వగ్రామం తీసుకొచ్చేందుకు రూ.3 లక్షల ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులకు తెలియడంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఆంధ్ర ప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ అండగా నిలబడిందన్నారు. నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, ఏపీఎన్ఆర్టిఎస్ సంస్థలు సంయుక్తంగా ఖర్చులు భరించి అర్జమ్మ మృత దేహాన్ని ఇంటి వద్ద బంధువులకు అప్పగించి మానవత్వాన్ని చాటుకుందన్నారు.

దీని కోసం విశేష కృషి చేసిన ఏపీఎన్ఆర్టిఎస్ సభ్యులు నల్లి రవి శంకర్, కొల్లు సరోజిని, గంజి వెంకటలక్ష్మి, ఏపీఎన్ఆర్టిఎస్ సంస్థ ద్వారా సాయం అందించుటలో ఎంతో కృషి చేసిన రెడ్ క్రాస్ జీవిత కాల సభ్యులు ఒరిగిట బాలరాజుకు సర్పంచి బాలరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వగ్రామం చేరుకున్న అర్జమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరా రవి, ఎంపీటీసీ వడలి కృష్ణమూర్తి, మాజీ సర్పంచిలు నూకపెయ్యి చిన్న, కాంద్రేగుల గోపి, అందే మూర్తి, వీవర్స్ నాయకులు లక్కింశెట్టి భాస్కర రావు, కత్తుల బాలరాజు, కత్తుల బాలస్వామి, పుల్లేటికుర్రు ఎస్సీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# దోమ లార్వాను అరికట్టేందుకు చర్యలు : ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్



**అంబాజీపేట , సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త ) :**
వర్షాకాలం దృశ్యా మురుగు కాలవల్లో ఉత్పత్తి అయ్యే దోమ లార్వాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఇన్చార్జి ఎంపీడీవో కే శ్రీనివాస్ తెలిపారు. మాచవరం గ్రామపంచాయతీ పరిధి లోని పలు కాలనీలలో ఉన్న మురుగు కాలవల్లో ఆయిల్ బాల్స్ వేశామన్నారు. దీనివలన మురుగు నీటిపై ఆయిల్ పొర ఏర్పడి దోమ లార్వాను నాశనం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తమ నివాస గృహాల వద్ద మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, కార్యదర్శి కె.వి.వి. సత్యనారాయణ, వార్డు సభ్యుడు యాగన కోటేశ్వరరావు, స్థానికులు కొప్పినీడి ఈశ్వరరావు, నేలపూడి నాగభూషణం తదితరులు ఉన్నారు.

# జై జై గణేశా.. బై బై గణేశా!

## గణేష్ నిమజ్జనాలు.. ఊరేగింపులు



**అంబాజీపేట , సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త ) :**
మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనాలు, ఊరేగింపులు సోమవారం వైభవంగా నిర్వహించారు. అబ్బాజీపేట కొర్లపాటి వారి పాలెం లో బాలగణపతి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో అన్న సమారాధన నిర్వహించి గణపతిని నిమజ్జనం చేసి జై జై గణేశా.. బై బై గణేశా! అంటూ నిమజ్జనం చేశారు. కొర్లపాటివారిపాలెం బాల గణపతిని పి.గన్నవరం సీఐ ఆర్.భీమరాజు, టిడిపి మండల శాఖ ప్రధాన కార్యదర్శి రవణం రాము దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమంలో అరిగెల శివ కళ్యాణ్, రవణం విజయ్, కొర్లపాటి బాబి, పళ్ళ భానుసత్య కుమార్,పళ్ళ రాజు, వీరా వీరబాబు, వంగా సతీష్, చాగంటి రాజేష్, మేడిచర్ల రమేష్, నందెపు రాజారావు, కలిగినీడి రఘు, కొర్లపాటి నాని,పళ్ళ సురేష్, వీరా సతీష్, మోటుపల్లి శ్రీను,పిల్లా విజయ్, రవణం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇలియోస్ బ్రూవరీలో కింగ్‌ఫిషర్ ఉత్పత్తి ప్రారంభం

## - ఏపీలో యునైటెడ్ బ్రూవరీస్ కార్యకలాపాలు విస్తరణ

**రాజమహేంద్రవరం , సెప్టెంబర్ 01 , ( ప్రభాతవార్త ) :**
హైనెకెన్ కంపెనీలో భాగమైన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యుబిఎల్), ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరిలో ఇటీవల లీజుకు తీసుకున్న ఇలియోస్ బ్రూవరీలో తమ ప్రతిష్టాత్మక బ్రాండ్ కింగ్‌ఫిషర్ ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ సందర్భంగా యునైటెడ్ బ్రూవరీస్ డైరెక్టర్ వివేక్ గుప్తా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో యుబిఎల్ తమ తయారీ కార్యకలాపాలను బలోపేతం చేస్తోందన్నారు. నిదర్శనగా ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో కూడిన ఇలియోస్ బ్రూవరీ ప్రతి నెలా 4.5 లక్షల బీర్ కేసుల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. దీనితో శ్రీకాకుళంలోని బ్రూవరీ సామర్థ్యంతో కలిపి నెలకు 12 లక్షల కేసుల బీరు తయారీ సామర్థ్యాన్ని చేరుకుంటుందన్నారు. తద్వారా అధిక నాణ్యత గల బీర్ కోసం ఈ ప్రాంతంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చగలదని చెప్పారు. "ఇలియోస్ బ్రూవరీలో ఉత్పత్తిని ప్రారంభించటం అనేది ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన వృద్ధి పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

I Shake Madina Basha Mohiddin (Old Name) resident of 72-15-4, Sri Sai Durga Nagar, Lalacheruvu, Spinning Mills Centre Rajahmundry AP 533106 I have changed my name as Shaik Madina Basha Mohiddin (New Name) son of Shaik Meera Mohiddin. Henceforth I will be known as SHAIK MADINA BASHA MOHIDDIN for all purposes.
(Ro.No.21041)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

